



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 1 జూలై 2025 పేజీలు 12


# వీధి రౌడీల్లా మాట్లాడుతున్నారు..!

- మీడియాపై దాడిని సమర్థించడానికి సిగ్గులేదా
- కాంగ్రెస్ సహనాన్ని పరీక్షించవద్దు
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 30): బీఆర్ఎస్ నాయకులు వీది రౌడీల కన్నా దిగజారి మాట్లాడుతున్నారని, మీడియాపై జరిగిన దాడిని సమర్థిస్తూ మాట్లాడేవారికి సిగ్గుండాలని షాద్‌నగదర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ చేసి చరిత్ర హీనులుగా నిలిచిపోయారని, పదేళ్లు అధికారం అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. మిగతా 2లో

# బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

-తప్పిపోయిన పిల్లలను గుర్తించాలి - ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30): బాలల భవిష్యత్తుకు బం గారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమ వారం కలెక్టరేట్ లోని కాన్ఫ రెన్స్ హాల్లో జులై మాసంలో నిర్వ హించే ప్రత్యేక ఆపరేషన్ స్మైల్ కార్య క్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమా వేశం నిర్వహించారు. మిగతా 2లో

# అంతర్జాతీయ ప్రమాణాలతో కొహెడలో సమీకృత మార్కెట్ నిర్మాణం

## గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్‌లో సంస్థాగత మార్పులకు కృషి

- దళారి వ్యవస్థను నిర్మూలించి రైతులకు మేలు చేసేలా పాటుపడాలి
- ఏజెంట్లు 4 శాతం కంటే అధికంగా కమీషన్ తీసుకుంటే లైసెన్స్‌లు రద్దుకు ఆదేశం
- మార్కెట్ కమిటీ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-30) : గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్‌లో సంస్థాగత మార్పులకు కృషి చేస్తున్నామని, దళారి వ్యవస్థను నిర్మూలించి రైతులకు మేలు చేసేలా పాలకవర్గం పాటుపడాలని, ఏజెంట్లు 4 శాతం కంటే అధికంగా కమీషన్ తీసుకుంటే వారి లైసెన్స్‌లు రద్దు చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ సమీక్షా సమావేశం ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన బాటసింగారంలోని మార్కెట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ క్యాక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిదులుగా హాజరైయ్యారు. మిగతా 2లో

# ప్రజావాణిలో 97 ఫిర్యాదులు

ప్రతి దరఖాస్తును తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్ మను చౌదరి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్, 30):జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజల విన తులను వెంటనే పరిష్కరిం చేం దుకు అధికారులు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లోని సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, భూ-భారతి, మున్సిపాలిటీలు, పించన్లు, ల్యాండ్ అండ్ సర్వే, శిశు-వృద్ధుల సంక్షేమం, కోఆపరేటివ్ శాఖ, కరెంట్ సంబంధిత సమస్యలపై మొత్తం 97 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎండార్స్‌మెంట్‌లతో దరఖాస్తులను పంపినట్లు పేర్కొన్నారు. పెండింగ్ లేకుండా పరిష్కారం జరగాలని, తిరస్కరించిన దరఖాస్తులపై రిమార్కులు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ హరిప్రియ, డీఈఓ విజయకుమారి, సివిల్ సప్లై అధికారి సుగుణబాయి, గృహనిర్మాణ శాఖ పీడీ రమణమూర్తి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ ప్రమాణాలతో కొహెడలో సమీకృత మార్కెట్ నిర్మాణం



**మొదటిపేజీ తరువాయి...** గత ప్రభుత్వంలో జరిగిన పలు అవకతవకల పై ఈ సమావేశంలో చర్చించారు. కొహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టబోయే నూతన మార్కెట్ నిర్మాణం పై ఎమ్మెల్యే డైరెక్టర్లతో సుదీర్ఘంగా చర్చించారు. మార్కెట్‌లో షెడ్ల నిర్మాణానికి చెల్లిస్తున్న అద్దె వివరాల పై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులు దళారులకు మధ్య ఉన్న క్రయ విక్రయాల వ్యత్యాసాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం నుండి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు మార్కెట్‌లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రైవేటు స్థలం లీజు, షెడ్ల అద్దె చెల్లింపుతో మార్కెట్ ఆదాయానికి భారీగా గండి పడుతుందన్నారు. మార్కెట్ నిర్వాహణ స్థలానికి అద్దె సంస్థ ద్వారా చెల్లిస్తూ షెడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా డబ్బులు చెల్లించడంతో గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారన్నారు. మార్కెట్ స్థలం లీజు, షెడ్ల అద్దె చెల్లింపు పై పాలకవర్గం పున:సమీక్షించాలని ఆయన సూచించారు. రూ. 26 రైతుల నుంచి 4 శాతం కంటే 12 శాతం అధికంగా వసూళ్లు చేస్తున్న ట్రేడర్స్ లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అక్రమ లైసెన్స్‌ల జారీ పై జరుగుతున్న అవకతవకల పై పూర్తి స్థాయిలో సమీక్షించాలని ఆయన తెలిపారు. అద్దె చెల్లిపుల్లో జరుగుతున్న మోసంతో రూ. 28 లక్షలు ప్రతి నెల లూటీ చేస్తున్నారన్నారు. కమీషన్ ఏజెంట్లు రైతుల కోసం పని చేయాలని, అలా కాదని రైతులను మోసం చేస్తే తట్టబుట్టా సర్ధుకొని వెళ్లిపోవాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వనస్థలిపురం, కొత్తపేట, ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్‌లో సైతం దళారి వ్యవస్థ రాజ్యమేలుతుందన్నారు. తక్షణమే పోలీస్ శాఖతో కలిసి ఆయా ప్రాంతాల్లో పాలకవర్గం తనిఖీ చేసి భాద్యుల పై చర్యలు తీసుకోవాలన్నారు. మరో మూడేండ్లలో కొహెడ మార్కెట్‌ను అభివృద్ధి పరుస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు కొహెడలో సమీకృత మార్కెట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నామన్నారు. దళారి వ్యవస్థను పూర్తిస్థాయిలో రూపుమాపి రైతులకు లబ్ధిచేకూర్చేలా పాలకవర్గం నిర్ణయాలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం తమ అనుచరులకు లీజ్‌కు ఇచ్చి మార్కెట్ ఆదాయానికి గండి కొట్టిందన్నారు. మార్కెట్ రేట్ ప్రకారం లీజ్ చెల్లిస్తామని అవసరమైతే రీటెండర్‌కు కాల్ చేస్తామన్నారు. దళారులు ప్రమేయం లేకుండా రైతులకు మేలు చేసేలా మార్కెట్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరచారి, అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, రీజినల్ జాయింటట్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా మార్కెటంగ్ అధికారి మహమ్మద్ రియాజ్, డీఈ రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్‌రావు, అంజయ్య, మేకం లక్ష్మీ, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, నర్సింహా, వెంకట్ గుప్తా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# వేసవి కాలం పోయి.. వర్షాకాలం వచ్చినా ప్రజల దాహార్తి తీర్చలేని రేవంత్ సర్కార్



## చెరువుల సుందరీకరణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 30): నేటికీ దాదాపు 18 నెలలు గడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ధాహార్తి తీర్చలేని రేవంత్ సర్కార్ అని నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదో డివిజన్ మాజీ కార్పొరేటర్ బొద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కుర్మల్ గూడ గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు కలిసి సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈ చెరువు సుందరీకరణకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి. మిగిలిన పనులు కూడ వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేషన్ అధికారులకు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ట్యాంకులు కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ప్రారంభోత్సవానికి నోచుకోని ట్యాంకులు వేసవికాలం పోయి.. వర్షాకాలం వచ్చినా ట్యాంకులు ప్రారంభించి ప్రజలకు మంచినీళ్లు అందించారు. ఇకనైనా ట్యాంకులు ప్రారంభోత్సవం చేసి ప్రజల దాహార్తి తీర్చాలని రేవంత్ సర్కార్కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు టేకుల భాస్కర్ రెడ్డి, పొన్న జంగయ్య, భాస్కర్, కే అశోక్, కీసరి భాస్కర్ రెడ్డి, కరీం, గడ్డం వెంకటరెడ్డి,మర్రి నరసింహారెడ్డి, మర్రి జగన్మోహన్ రెడ్డి, అంకం గారి కుమార్ గౌడ్, కోటగిరి జంగయ్య, పన్నాల కృష్ణారెడ్డి, నరేష్ చారి, అభిమానులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓపెన్ జిమ్ ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రాక ఓపెన్ జిమ్‌లు ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగకరం : మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 30) : పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ల ప్రారంభోత్సవానికి నేడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రానున్నట్లు మునిసిపల్ కమిషనర్ శంకర్ తెలిపారు. ఉదయం 10:30 కు పట్టణంలోని మాడుగుల రోడ్డులో ధరణి వెంచర్.. హైదరాబాద్ వైపు కె.వి.ఆర్ వెంచర్ లలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు 13 లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ. 26 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన 2 ఓపెన్ జిమ్స్ లను ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉరుకుల పరుగుల ,జీవితాలకు ఆరోగ్యపరంగా ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగకరమని పట్టణ ప్రజలు, యువతి ,యువకులు , ఉద్యోగులు ,మహిళలు, విద్యార్థులు , తీరిక సమయాలలో ఓపెన్ జిమ్ లను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.



# బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అక్రమ రవాణాకు గురవుతున్న, తప్పిపోయిన పిల్లలను గుర్తించే దిశగా సంబంధిత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై పనిచేయాలన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. బాలల పరిరక్షణ, సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటును అందించాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధులను చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమితం లోపం ఉన్న వారిని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షలను నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిడబ్లుఓ కృష్ణవేణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వెంకటేశం, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, అడిషనల్ ఎస్పీ (డిటిసి) మురళీధర్, డిసిపిఓ శ్రీకాంత్, బాలల పరిరక్షణ, చైల్డ్ లైన్ సిబ్బంది, అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, సాధన సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీధి రౌడీల్లా మాట్లాడుతున్నారు..!

**మొదటిపేజీ తరువాయి...** సమాజానికి ఉపయోగపడే మీడియా సంస్థలను బ్లాక్ మెయిల్ చేసి తమ గుప్పిట్లో ఉంచుకుందామనుకుంటున్నారని అన్నారు. తమదారికి రాని వారి పట్ల భౌతిక దాడులకు దిగుతూ పైశాచిక ఆనందం పొందడం కొందరికి అలవాటుగా మారిందన్నారు. తెలంగాణ వాదుల ముసుగులో మీరు సాగించిన విధ్వంసాన్ని సమాజం నేడు ప్రశ్నిస్తుందన్నారు. ఇప్పుడు మీడియాపై దాడిని సమర్థిస్తూ మాట్లాడే వారు మాజీ మంత్రులు కాదని దోపిడీకి పాల్పడ్డ దౌర్జన్యకారులన్నారు. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని, మీడియాపై దాడి క్షమార్హం కాదన్నారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేయడం పిరికి పంద చర్యగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమంలో మీడియా ముఖ్య భూమిక పోషించిందని గుర్తుచేశారు. చేసిన మేలు మరచి మీడియానే అనగదొక్కాలనే ప్రయత్నం చేస్తే అందుకు తగిన ఫలితం అనుభవిస్తారని అన్నారు. అన్నిరంగాల్లో ఇలా దిగజారి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ద్వారానే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. పదేళ్లుగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుని దాచుకున్నాడని, అతనిది అత్యంత హీనమైన చరిత్రని అన్నారు. స్కూటర్ కూడా గతిలేని జగదీశ్వర్ రె డ్డి కోట్ల రూపాయలకు ఎలా పడగెత్తారో ప్రజలకు చెప్పాలన్నారు. నేతలు, అదికారులు, చివరకు సినిమా హీరోయిన్ల ఫోన్‌లను ట్యాప్ చేసి వేదించింది నిజమా కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసిన మీపై నిజాలు రాసే మీడియా సంస్థలపై దాడులు ఎందుకు చేశారో చెప్పాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోదండరాం, బండిసంజయ్ ఇండ్లలోనికి చొరబడి వేదించింది నిజంకాదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ గౌరవిస్తుందని, కాస్త ఆలస్యమైనా అందరిపై చర్యలు తప్పవన్నారు. మరో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేదల భూములను లాక్కుని భూ పందేరానికి తెరలేపాడన్నారు. సమాజానికి చీడపురుగుల్లా మారిన ఇలాంటి నాయకులకు తగిన బుద్ధి చెబుతామన్నారు. మీడియా సంస్థలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని వారిపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. కాంగ్రెస్ పార్టీ సహనాన్ని పరీక్షించవద్దని, అతి చేస్తే దాని ఫలితం ఖచ్చితంగా అనుభవిస్తారన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడటంతో ఏం చేయాలో తెలియని బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, నాయకులు రఘు నాయక్, అగ్గనూరి భస్వం, బాల్‌రాజ్‌గౌడ్, కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రాహిం, దంగు శ్రీనివాస్, దర్శన్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ కుమార్ మాతృవియోగంపై పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 30):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్ కుమార్ తల్లి ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె శోకసంతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు రాజేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఓ అద్భుతం

▶▶ మానవ సేవే మాధవ సేవ...
ప్రాణం పోసే సదవకాశం వైద్యుడిదే...
▶▶ వైద్య పితామహుడు బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా
- నేడు జూలై 1: డాక్టర్స్ డే



వైద్య పితామహుడు డాక్టర్. బిదాన్ చంద్ర రాయ్




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30):**"మానవ సేవే మాధవ సేవ" అనే నానుడికి నిజమైన అర్థాన్ని నించే వృత్తి వైద్య వృత్తి. ప్రాణాల కోసం పోరాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆశాజ్యోతి చూపే వైద్యులు సమాజంలో భగవంతులతో సమానంగా భావించబడతారు. అలాంటి మహనీయుడే డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్. ప్రతి సంవత్సరం జూలై 1న ఆయన జయంతి సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారు.

**వైద్య రంగానికి నడుం బిగించిన ఋషితుల్య వ్యక్తి**

బిధాన్ చంద్ర రాయ్ 1882 జూలై 1న బీహార్ రాష్ట్రంలోని పట్నా సమీపంలోని బంకీపూర్‌లో జన్మించారు. ఆయన తండ్రి ప్రకాశ్ చంద్ర రాయ్, తల్లి అఘోరా కామినీదేవి. ప్రాథమిక విద్య అనంతరం కోల్కతాలోని ప్రెసిడెన్సీ కాలేజీలో చదివారు. 1901లో కోల్కతా మెడికల్ కాలేజీలో చేరారు. వైద్య పట్టాన్ని పొందిన అనంతరం ఇంగ్లాండ్ వెళ్లి 1911లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ సభ్యత్వ పరీక్షను (ఎం.ఆర్.సి.పి.) మరియు రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఫెలోషిప్ పరీక్షను (ఎఫ్.ఆర్.సి.ఎస్.) ఉత్తీర్ణులయ్యారు. భారతదేశానికి తిరిగొచ్చిన తర్వాత ఆయన తన జీవితాన్ని సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు అంకితమిచ్చారు. డాక్టర్ రాయ్ రాజకీయ రంగంలోనూ విశేష సేవలందించారు. 1948 నుంచి 1962 వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పదవిని నిర్వహించారు. ఆయన పారదర్శక పాలనకు ఆదర్శంగా నిలిచారు.

**వైద్యుడు, విద్యావేత్త, రాజకీయ నాయకుడు**

- డాక్టర్ రాయ్ ప్రముఖ గాంధీవాదిబీ మహాత్మా గాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా పనిచేశారు.
- కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా పని చేశారు.
- 1929లో భారత వైద్యుల సంఘానికి అధ్యక్షుడిగా పనిచేశారు.
- 1940లో భారత వైద్య మండలి (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా)కు తొలి అధ్యక్షుడిగా ఎంపికయ్యారు.
- 1931లో కలకత్తా నగర మేయర్‌గా ఎన్నికయ్యారు.
- 1948లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.
- 1961లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన "భారత రత్న" పురస్కారం అందుకున్నారు.
- 1962 జూలై 1న తన 80వ పుట్టినరోజునే మృతి చెందారు.

**డాక్టర్స్ డే ఎందుకు జూలై 1న?**

భారతదేశంలో వైద్యుల సేవల స్మారకంగా డాక్టర్ బి.సి. రాయ్ జయంతిని జూలై 1న వైద్యుల దినోత్సవంగా గుర్తించారు. భారత ప్రభుత్వం 1991లో ఈ దినాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ రోజు నాటి వైద్యులు ఆ మహానుభావుని సేవలను స్మరించుకుంటూ, తమ వృత్తిలో నిబద్ధతతో ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని ఆకాంక్షించాల్సిన సందర్భం.

**ఈ రోజు నేటి వైద్యులకు మేల్కొలుపు**

వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు – అది సేవ, బాధ్యత, మానవతా ధృక్పథానికి మారుపేరు. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి వైద్యుడు సమాజ సేవలో నిబద్ధతతో ముందడుగు వేయాలని ఈ రోజున ప్రతిజ్ఞ చేద్దాం..

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన కెపిరావు, మారుతి కిరణ్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 30):** హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జీ మారుతీ కిరణ్ బూనేటి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గంలో బిజెపి పార్టీ యొక్క పరిస్థితులను ఆయనకు తెలియజేశారు.

# రైతులకు జొన్నల బస్తాలు అందజేత



రైతులకు జొన్నల బస్తాలను అందజేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ ,వైస్ ఛైర్మన్,అధికారులు

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 30):**
జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా రైతులకు 4 కేజిల జొన్నల బస్తాలను సోమవారం మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్, వైస్‌ఛైర్మన్ చాకలి యాదయ్య,ఏడిఏ సధారాణి,ఏఓ లావణ్య,ఏఈఓ శ్రీహరి, డైరెక్టర్లు యాదయ్య,వెంకట్‌రెడ్డి, అల్లే బిక్షపతి,ప్రశాంత్‌కుమార్, సురేందర్, జావిద్,యుగేందర్‌గౌడ్,పుష్పదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బీటీ రోడ్డు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**యాలాల్ మేజర్ న్యూస్:(జూన్ 30)** మండలంలోని పగిడిపల్లి గ్రామం నుండి పటేల్ చింతతండా వరకు రూ.1.85 కోట్లతో బ్రిడ్జి బీటీ రోడ్డు పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరం పటేల్ చింతతండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల తండాల అభివృద్ధి కొరకు తాండూరు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఎంతో కాలం నుండి రోడ్డు నిర్మాణం లేక పటేల్ చింత తాండ గిరిజనులు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఇలా అడగగానే వెంటనే నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గిరిజన ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,హన్మంత్ ముదిరాజ్, అమృతప్ప,జుంటిపల్లి విజయ్ కుమార్,డప్పు నర్సిములు రామచందర్, గిరిజన వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

పీఏసీఎస్ ఆవరణలో 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం



మొక్కలు నాటుతున్న చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, ప్రజాప్రతినిధులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 30) :**
పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి భాగస్వాములు కావాలని పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్త అన్నారు. ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఏక్ పేడ్ మాకే నామ్ (అమ్మ పేరుతో మొక్క నాటడం) స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటుతూ అమ్మను గౌరవించుకోవాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది రాంచందర్‌రావు, ప్రభాకర్‌రావు, రాములు, ప్రజాప్రతినిధులు నందారం ప్రశాంత్, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 30):**
యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సాల్వీడ్ పంచాయతీ అనుబంధ తండాలో భరత్ నాయక్ నూతన వెల్డింగ్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి యువకుడు ఆర్థికంగా ఎదగాలి స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని అందరు ఆదర్శంగా నిల్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మైపాల్, చెల్లాపూర్ మాజీ సర్పంచ్ చంద్రయ్య,



వెంకటయ్య, స్థానిక నాయకులు భాగ్య నాయక్, సూర్య నాయక్, చందర్, పుల్ల నాయక్, రాజు, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తకుప్పల నుండి చదువులమ్మ ఒడిలోకి

- సంచారజాతుల పిల్లలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం
- స్వయంగా ఆటోలో పాఠశాలకు తీసుకెళ్లిన ఎమ్మెల్యే శంకర్
- ఎంఈవో మనోహర్ కృషితో బడిబాట పట్టిన పేద పిల్లలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 30): వారంతా నిరుపేదలు...కనీసం ఉండటానికి కూడా ఇండ్లు లేని దేవగిరి సంచారజాతి వారిది. అందరి లాగే తమ పిల్లలు కూడా మంచి స్కూల్‌కు వెల్లి ఉన్నత చదువులు చదవాలని కోరిక ఉన్నప్పటికి పేదరికం వారికి అడ్డుగా మారింది. ఉదయం లేచింది మొదలు ఎక్కడో అక్కడ దొరికింది తెచ్చుకుని ఆ పూట ఆకలితీర్చుకోవడం వారికి అలవాటు. ఈ నేపద్యంలో బడికి వెల్లాల్సిన వారి పిల్లలు కూడా తమ పేదరికాన్ని జయించడానికి చిన్నారి చేతులతో చెత్తకుప్పల్లో తిరుగుతూ కనపడిన వస్తువులను సేకరించి విక్రయిస్తూ కాలం వెల్లదీయటం దేవగిరి సంచార జాతి పిల్లలకు పరిపాటిగా మారింది. ఇదే వారి దిన చర్యగా బడికి వెల్లాల్సిన చిన్నారులు చెత్తకుప్పల వెంట తిరుగుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సరిగ్గా వారిపై ఆ మండల విద్యాదికారి దృష్టి పడింది. అంతే ప్రభుత్వం చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో వారిని ఎలాగైనా తరగతి గదుల్లో కూర్చోపెట్టాలనుకున్నాడు. వెంటనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకు తెలియజేయడంతో స్వయంగా ఎమ్మెల్యే దేవగిరి సంచారజాతికి చెందిన పిల్లల తల్లితండ్రులతో చర్చించి ఆటోలో తన వెంట ప్రభుత్వ పాఠశాలకు తీసుకువచ్చాడు. షాద్‌నగర్ పట్టణంలోని సిండికేట్ కాలనీలో జీవనం సాగిస్తున్న దేవగిరి సంచారజాతి గుడిసెల వద్ద సోమవారం కనిపించిన దృశ్యమిది. వెలివాడ పేరిట షాద్‌నగర్ పట్టణంలో నివాసం ఉంటూ కాలం వెల్లదీస్తున్న వారి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం స్వయంగా వారిని కలుసుకున్నాడు. వారి జీవన పరిస్థితులపై ఆరాతీసి చదువుకు దూరంగా ఉంటున్న వారి పిల్లల విషయమై తల్లితండ్రులతో కులంకుశంగా చర్చించాడు. అంతటితో ఆగకుండా ప్యాసింజర్ ఆటోలో ముందు కూర్చుని చదువుకు దూరమైన 25 మంది పేద పిల్లలను తనతో పాటు ఆర్టీసి కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు తీసుకువెల్లి తరగతి గదుల్లోకి పంపించాడు. ఏకంగా పిల్లల బాధ్యతను తానే తీసుకుని పాఠశాలలో చేర్పిస్తున్నట్లు స్వయానా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంతకం చేసి ప్రధానోపాద్యాయులకు అందించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసమే ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, నాణ్యమైన విద్య ఇక్కడ లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవిన పిల్లలు ఆణిముత్యాలుగా వెలుగొందిన వారు ఎందరో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో చదువులకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. చిన్నారులు ఇకనుండి పనులు చేయకుండా బడికి మాత్రమే వె ల్లేలా అన్నిరకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఏకీకృత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్దరన వంటి కార్యక్రమాలు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా మద్య తరగతి వర్గాలు కూడా ఆ పాఠశాలలకే వస్తారన్నారు. దీంతో మద్యతరగతి ప్రజలపై ఫీజుల భారం తగ్గుతుందన్నారు. బడిబయట పిల్లల విషయం ఎవరికి తెలిసినా తనకు సమాచారమిస్తే బడిలో చేర్పిస్తానని అన్నారు. పేద కుటుంబాలలోని పిల్లలు చదువుకుంటేనే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.

## మరకత శివాలయాన్ని దర్శించుకున్న ప్రముఖ నటుడు బాలాజీ



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 30) ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ప్రముఖ సినీ నటుడు బాలాజీ అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మండలంలోని చందప్ప గ్రామంలో గల మరకత శివాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని ఆయన అన్నారు. మరకత శివాలయాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. చాలా అరుదుగా ఉండే మరకత శివాలయం హైదరాబాద్కు దగ్గర్లో ఉండడం మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. అనంతరం ఆలయ పూజారి ఆయనకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయనకు మరకత శివుని చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, మాజీ సర్పంచ్ స్వప్నమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 30): ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతని అందించాలని నరేందర్ అన్నారు. మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ ఆదేశాల మేరకు పుప్పాలగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తమ సోంత నిధులతో కాంగ్రెస్‌పార్టీ సినియర్ నాయకులు మహేష్‌బాబు, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషొత్తం, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, సినియర్ నాయకులు మల్లేష్, ప్రభావతి, సావిత్రి, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, కోటేశ్వర్, మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమే : ఎంపీడీవో సరిత

### ఎంపీడీవో ఆఫీస్ సబార్డినేటర్ అంజయ్యకు పదవి విరమణ సన్మానం



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 30) ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే అని ఎంపీడీవో సరిత అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో సబార్డినేటర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన అంజయ్యకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో సరిత మాట్లాడుతూ... పదవీ విరమణ జీవితానికి ముగింపు కాదని పదవీ విరమణ తర్వాత శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆమె సూచించారు.ఒక కుటుంబ పెద్దగా, ఆప్యాయంగా, ఒక తల్లిగా పలకరించేవారని,ఇ లాంటివారు చాలా అరుదుగా ఉంటారని చెప్పారు.కొడుకులను, కూతుళ్లను క్రమశిక్షణతో పెంచి పెద్ద చేసి, వారి ఉన్నతస్థానానికి చేరుకునే అంతవరకు ఒక తండ్రి పాత్ర ఎంతో కీలకంగా వ్యవహరించారని, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూకుటుంబాన్ని పోషించారు అన్నారు. ఆర్థికంగా వేతనం తక్కువగావచ్చినా, వచ్చిన డబ్బులను పొదుపు చేసుకొని కుటుంబాన్నిసక్రమ మార్గంలో ఉండేటట్లు కృషి చేశారని తెలిపారు. మండల పరిషత్‌కార్యాలయంలో పనిచేసే ఉద్యోగస్తులతో కలిసిమెలిసి కలివిడిగా ఉండటం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. భర్త అంజయ్య కు ఆరోగ్యంబాగా లేకున్నా ఆయన స్థానంలో భార్య నరసమ్మ కొది రోజులపాటు విధులు నిర్వహించిందని తెలిపారు. ఉద్యోగస్తులను తమ బంధువులారా పలకరించడం అరుదుగా ఉంటుందని అన్నారు. శేష జీవితంలో ఆరోగ్యం పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ గీత, సూపర్డెంట్ సులోచన, ఏపీవో రవీందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పద్మ, పంచాయతీ కార్యదర్శులు రాజు గౌడ్, అంజయ్య కుమారులు మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవ పూజలు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 30) : చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డినగర్ కాలనీలో పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమం సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఎంపీటీసీ గుండాల రాములు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరు అధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, భీమయ్య, నర్సింలు, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మల్లేష్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు గుడుపల్లి పెంటారెడ్డి, దామోదర్‌రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రవీణ్, యాదయ్య తదితరులు ఉన్నారు.

# యువత స్వయం ఉపాధితో మరో పదిమందికి ఉపాధినివ్వాలి

- వనమైసమ్మ ఆలయం ఎదుట నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలు
- రెస్టారెంట్ నిర్వాహకులు కొల్కులపల్లికి చెందిన ఎస్.కిషోర్‌యాదవ్, రఫీక్‌లను అభినందించిన ముఖ్య అతిథులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 30):నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురుచూడకుండ తమకు అనుభవం కలిగిన రంగంలో స్వయం ఉపాధిని ఎంచుకొని మరో పదిమందికి ఉపాధినివ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యువత స్వయం ఉపాధికి ప్రాధాన్యతనిస్తూ వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు ఇటీవలే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాల మంజూరుకు శ్రీకారం చుడుతున్నట్లు వారు పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఎస్. కిషోర్‌యాదవ్, మాల్‌కు చెందిన ఎం.డి రఫీలు మండల సరిహద్దు సమీపంలోని సాగర్‌రోడ్డు వనమైసమ్మ దేవాలయం ఎదుట నూతనంగా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఏర్పాటుచేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు కిషోర్‌యాదవ్, రఫీలు ఎమ్మెల్యే, ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులను ఎమ్మెల్యే, ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ ఎంపిపి కొండూరు పవన్‌కుమార్, మాజీ జడ్‌పిటిసి హరినాయక్, పోలెపల్లి మాజీ ఎంపిటిసి శేఖర్, మాల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, నాయకులు భాస్కర్, ఖలీల్ పాష తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో "ధూమ్ ధామ్" గా కాంగ్రెస్ సమావేశాలు

- మండలాల వారిగా జోరు హెూరుగా సమావేశాలు
- నామినేటెడ్, పార్టీ పదవులకు దరఖాస్తు లు స్వీకరణ
- హుషారుగా పార్టీ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని

**తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 30)** తాండూరు నియోజకవర్గం స్థాయిలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశాలు ధూమ్ ధామ్‌గా సాగాయి. పార్టీ పదవులతో పాటు, నామినేటెడ్ పోస్ట్ ల కోసం పార్టీ శ్రేణుల నుండి దరఖాస్తు లు తీసుకున్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ సమావేశాలు ఏర్పాటు చేశారు కాంగ్రెస్ పార్టీలో 2017కన్నా ముందు నుండి పార్టీలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలి అని పార్టీ రాష్ట్ర పెద్దలు నిర్వహించిన విషయం తెలిసిందే పార్టీ పదవుల కోసం పక్కగా వివరాలు తీసుకొని శ్రేణుల డాటాను ఎంట్రీ చేసి పదవులు కట్టబెట్టనున్నారు. మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేయడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉతేజం నెలకొంది. మెజారిటీ శ్రేణులు ఖుషి పడుతుండగా ... కాంగ్రెస్ పార్టీ లోని కొత్తగా వచ్చిన వారిలో ఆందోళన మొదలైంది 2017కన్నా ముందు ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తే మిగితా వారి పరిస్థితి ఏమిటీ అని ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. గత శాసన సభ ఎన్నిక ముందు బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నేతలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు అలాంటి వారికి పదవులు ఇవ్వకపోతే పార్టీ పరిస్థితి ఇబ్బందులో పడుతుంది పలువురు చర్చించుకుంటున్నారు . నియోజకవర్గం లో మెజార్టీ సంఖ్యలో తాము కాంగ్రెస్ పార్టీలో చేరడంతోనే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గెలుపొందారు అని పలువురు అంటున్నారు పాత కొత్త అనే తేడాలు లేకుండా అందరికీ ప్రాధాన్యత ఇస్తేనే లోకల్ బాడీ ఎన్నికల్లో గెలుపు ఉంటుంది.. లేకుంటే అంతే సంగతులు అని సర్వత్రా విమర్శలు వస్తు న్నాయి. కాంగ్రెస్ పార్టీ సమావేశాలు ముందుగా యాలాల, బషీరాబాద్, తాండూరు. తదితర మండలాల వారిగా ఏర్పాటు చేసి దరఖాస్తు లు తీసుకున్నారు



ఈ సమావేశాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు. మరియు పరిగి ఎమ్మెల్యే ఐన రామ్ మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి, అధికార ప్రతినిధి నరేందర్, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార సింగ్, తో పాటు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, ఆయా మండలాలకు చెందిన నేతలు. శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**జూలై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : సీఐటీయూ**

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూన్ 30):**
కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, జూలై 9న జరగనున్న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం ముడుచింత లపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నూతన కార్మిక కోడ్లను ప్రవేశపెట్టిందని ఆరోపించారు.

**కార్మికుల డిమాండ్లు**

కనిష్ఠ వేతనం రూ.26,000/- ప్రతి నెల ఇవ్వాలి
పింఛన్ కనీసం రూ.10,000/- ఇవ్వాలి
కార్మిక సంక్షేమ పథకాలకు నిధుల కోత వద్దు
కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల సబ్సిడీలు నిలిపివేయాలి



మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,.. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా దూకుడుగా ముందుకెళ్తోంది. కార్మికుల్ని బానిసలుగా మారుస్తూ, సామాన్యులపై భారం మోపుతూ, పెద్ద పారిశ్రామిక సంస్థలకు లబ్ధి చేకూర్చే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.

**ప్రజల జీవితాల్లో తీవ్ర ప్రభావం**

ఈ విధానాల వలన నిరుద్యోగం, ధరల పెరుగుదల, అసమానతలు, ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని తెలిపారు. కేంద్ర ఆర్థిక విధానాలు భారత రాజ్యాంగంలోని హక్కులను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.
జూలై 9న జరగనున్న దేశవ్యాప్తంగా సమ్మెలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మున్సిపల్ కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. ఉన్నికృష్ణన్, మున్సిపల్ నాయకుడు రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో పోలీస్ పోర్స్ కవాతు

- ప్రధాన రోడ్ల మార్గలలో రాపిడ్ పోలీస్‌ల ర్యాలీ
- డి ఎస్ పి, బాల కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సాగిన కవాతు

తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 30)వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో సోమవారం నాడు ప్రధాన రోడ్ల మార్గాలలో పోలీస్ లు ధూమ్ ధామ్ గా కవాతు నిర్వహించారు. రాపిడ్ యాక్షన్ పోర్స్, వికారాబాద్ ప్యూరిటీ పోలీస్, తాండూరు టౌన్ పోలీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జోరుగా కవాతు నిర్వహించారు. వికారా బాద్ జిల్లాఎస్ పి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తాండూరు డి ఎస్ పి బాలకృష్ణ రెడ్డి, టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కవాతు కొనసాగిం ది. పట్టణంలోని పాత తాండూరు, మార్వాడి బజారు, భద్రశ్వర్ చౌక్, ఇందిరా చౌక్, అంబేద్కర్ చౌక్‌ల మీదిగా జోరుగా కవాతు సాగింది ప్రత్యేక పోలీస్ బాల గాలు, సివిల్ పోలీస్‌ల కవాతు చేయడంతో స్థానికులు ముగ్దులయ్యారు. డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో భద్రత భావం పెంచేందుకే కవాతు నిర్వహించి దృష్టిసారించడం జరుగుతుంది అని అన్నారు మేమున్నాం రక్షణ అంటూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నట్లు బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తరచుగా



ఇలాంటి కవాతులు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.

## సమాజంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి
# పదవీ విరమణ తప్పనిసరి...

- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి
- మండల విద్యాధికారి మల్లేశం



**మోమిన్ పేట ,మేజర్ న్యూస్( జూన్30):** నేటి సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెల్చల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లేశం అధ్యక్షతన వె ల్చ ల్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు వాస బాలీ శ్వరయ్యపదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లా డుతూ.... ఉపాధ్యాయ వృత్తి విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయుల కు సమాజంలో అందరి మన్నలను పొందిన వారు శ్రీ వాస బాలీ శ్వరయ్య అని కొనియాడారు. సమాజం సేవలు అందించి విద్యార్థులు తోటి ఉపాధ్యా యులు ప్రజలు ముందు హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి మహెూన్నత వ్యక్తి వాస బాలీ శ్వరయ్య అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి ,నరేష్ ,సంగమేశ్వర్ ,సంగారెడ్డి ,సునీత ,దీప ,భారతి ,నరసమ్మ ,అనురాధ ,జ్యోతి, శైలజ, స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి ,ఉప్పరి రమేష్, శ్రీనివాస్ ,ప్రవీణ్ గౌడ్ ,విద్యార్థులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా మొక్కలు నాటిన చైర్మన్...



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 30):** బషీరాబాద్ మండలం కేంద్రంలోని అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా పీకే నామ్ సందర్భంగా ప్రాథ మిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నావద్ది సంఘం బషీరాబాద్ ఆవర ణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డైరెక్టర్ గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు స్థానిక ప్రజాప్రతినిధులు సెక్రటరీ జి. వెంకటయ్య, సంఘం సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు సహాయం



**కీసర,మేజర్ న్యూస్,(జూన్ 30:**
కీసరలో అరుంధతి స్కూల్‌లో ఎల్.జె.జీ చదువుతున్న ఓ పేద చిన్నారుడు చదువుకు కావాల్సిన సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగులు రమేష్ ముదిరాజ్. కీసర గ్రామ స్నేహ కాలనీకి చెందిన తమిళ్ కోమా ఆర్జున్ దంపతులు ఆర్థిక ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. దింతో వారి కుమారుడు విజయ్ కుమార్‌కి L.K.G (విద్యార్థి)కి కనీసం పాఠ్య, నోటు పుస్తకాలు కొనిపించలేని పరిస్థితి. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకున్న రమేశ్ ముదిరాజ్ తన సేవా కార్యక్రమంలో భాగంగా తన సొంత డబ్బులతో అబ్బాయికి స్కూల్ బుక్స్, మరియు సామాగ్రి 4250 రూపాయలతో అందించారు. కార్యక్రమంలో పండుగ రాజలింగం ముదిరాజ్, ఎర్ర సాయిలు పాల్గొన్నారు.

# ధర్మమే అంతిమంగ విజయం సాధిస్తుంది

## - యాటకారి సంగీతసిద్దేశ్వర్, దండు ఇస్తారి - అన్యాక్రాంతం కాకుండా 25:10 ఎకరాల భూమిని కాపాడాం



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 30) : ఎప్పటికైనా అంతిమంగ ధర్మమే విజయం సాధిస్తుందని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ యాటకారి సంగీతసిద్దేశ్వర్, దండు ఇస్తారిలు అన్నారు. శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సుల్తాన్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 129 ,142 లో 25 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఇట్టి భూమిలో బోడవానికుంట శిఖం ఎఫ్టిఎల్ 14:30 ఎకరాలు దాని తర్వాత 2007 సంవత్సరంలో నాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం 100 మందికి పట్టాలు గతంలో ఇచ్చారు. ఈ భూమిని పట్టా భూమిగా కొందరు ప్రైవేటు వ్యక్తులు ఫేక్ రికార్డులు సృష్టించి పట్టా భూమిగా గత బీఆర్ఎస్ హయాంలో దొంగ పాసుపుస్తకాలు శృష్టించి రెవెన్యూ రికార్డులు సైతం మర్చేశారు. అయితే ఈ భూమి ప్రభుత్వానికి చెందిదే నని సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రజలతో కలిసి గత కొన్ని ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తూ... గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ భూమిగా ఆర్డర్ తెచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ భూ పోరాటంలో సహకరించిన సుల్తాన్ పల్లి గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి మా గ్రామం తరపున మా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ భూమి ప్రభుత్వ ప్రజలకు చెందాల్సిన అవసరం ఉందని అందు సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వినతిపత్రం సమర్పిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 30): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కందుకూరు మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మాన్సాన్ పల్లి, ఉప్పుగడ్డ తండా ,గంగారంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్ఆర్ ఈ ఆదేశాను సారం మేరకు పార్టీ మహేశ్వరం మండల పలు గ్రామాలకు 8 కస్లస్టర్లుకు అబ్జర్వర్‌లుగా మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఢీల్లి శ్రీధర్ ముదిరాజ్,కన్వీనర్లుగా కందుకూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోల్ రాణా ప్రతాప్‌రెడ్డి,బొక్క భూపాల్‌రెడ్డి,సౌడపు వెంకటేష్‌గౌడ్ కమీటి సభ్యులుగా ఎ నర్సింహ్మ,శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి,వెంకటేష్,సత్యనారాయణ రెడిలను నియామించారు.ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద మురళీధర్‌రెడ్డి,పాండు నాయక్, కందిరమేష్, సామసురేందర్‌రెడ్డి, గణేష్,రమేష్, యాదయ్య, రాజేష్,హన్మంత్‌రెడ్డి,మహిపాల్,సూర్యనాయక్,దేవేందర్ నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 30) జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ పిలుపునిచ్చారు సోమవారం అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన కార్మిక వ్యతిరేక విధానాలను నిర్మిస్తున్న కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటలు వెట్టి చాకిరి చేస్తున్నారని పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టు పేరుతో కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా సమ్మె చేసుకునే అవకాశం లేకుండా వేశారని అన్నారు. కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను తీసుకొచ్చి పని భారాన్ని కార్మికులపై మూపి అనేక రకాల బాధలు కూలి చేస్తున్నారని రేపు జరగబోయే సమ్మెలో అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ వివోఏలు, కంపెనీ కార్మికులు, ఎల్ఐసి బ్యాంకింగ్ ఉద్యోగులు, రవాణా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక శక్తిని చాట వలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మికుల న్యాయమైన డిమాండ్ అయినా ఉద్యోగ భద్రత 26 వేల వేతనం ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కార్మికులకు కల్పించి పనిభారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శైలజ, శమంత, సుగుణ, రాణి, నిర్మల, అలివేలు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్ఐగా బి. వెంకటేష్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:30): సోమవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో అడిషనల్ ఎస్ ఐ. బీ. వెంకటేశ్ బాధ్యతలు చేపట్టి నట్టు స్థానిక ఎస్ ఐ. కె. విజయ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ము స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అడిషనల్ ఎస్ ఐ నీ పంపినట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు.

# 18 లీటర్ల నాటు సారా స్వాధీనం నిందితులపై కేసు నమోదు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 30 ): ఆమనగల్లు ప్రొహిబిషన్ - ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో నాటు సారా తరలిస్తున్న ఆటోపై దాడులు నిర్వహించి 18 లీటర్ల నాటు సార స్వాధీనం చేసుకొని నిందితలపై కేసు నమోదు చేసినట్లు ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా, వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండా నుండి, రంగారెడ్డి జిల్లా, మాడుగుల మండలం కలకొండ గ్రామానికి అక్రమంగా నాటు సారాయిని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా తనిఖీలో భాగంగా ఆటోలో నాటు సారాయి 9 థంసప్ సీసాలు, ఒక్కొక్కటి రెండు లీటర్ల చొప్పున మొత్తంగా 18 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుకున్నట్లు ఆయన తెలిపారు. ఆటోను సీజ్ చేసి నాటు సారా తరలిస్తున్న వి. పాండు ను అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు. నాటు సారాయిని కలిగి ఉన్న, రవాణా చేసిన, నాటు సారాయి కోసం వాడే ముడి పదార్థాలు విప్ప పువ్వు, నల్ల బెల్లం, పటిక పరిమితికి మించి ఎవరైనా కలిగి ఉంటే అట్టి వారి పైన చట్టారీత్యా చర్యలు చేపట్టనున్నట్లు సిఐ బద్య నాథ్ చౌహన్ హెచ్చరించారు.

# బోనాల ఉత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 30):ఆషాడ మాసం సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని సాయి నగర్ లో నిర్వహించే బోనాల ఉత్సవ పోస్టర్ ను కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో అతిపెద్ద పండగ బోనాల పండుగ అని అన్నారు.బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, సన్నీ, రాజు పాల్గొన్నారు.

# బొజ్జ నీలారెడ్డికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 30): మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన బొజ్జ నీలారెడ్డి (65) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్‌లు కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, గ్రామస్థులతో కలిసి నీలారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారులు బొజ్జ శేఖర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కుటుంబీకులను ఓదార్చి నీలారెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. నీలారెడ్డికి నివాళులర్పించినవారిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

- ఆరు నెలలో బీటీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే
- సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 30) : మండలంలోని బండలేమూర్ నుండి పొర్లగడ్డ తండా వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి బీటీ రోడ్డు నిర్మించాలని మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానూకూలంగా స్పందిస్తూ ఆరు నెలల్లో బీటీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారని మంగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండలేమూర్ నుండి పొర్లగడ్డ తండా వరకు గల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అన్నారు. అలాగే ఆరుట్ల నుండి బండలేమూర్ వరకు డబుల్ రోడ్డుగా మారుస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చారని తెలిపారు. త్వరలోనే పనులు మొదలవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



▸▸ కాంగ్రెస్ జెండా మోసిన వారికి పార్టీ పదవులు.... ▸▸ నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు... ▸▸ పార్టీ పదవులకు నామినేషన్ల స్వీకరణ..
▸▸ జులై 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేద్దాం ▸▸ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ▸▸ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ జూన్ 30:-** తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుయ్యాని మనోహర్ రెడ్డి అధ్యక్షతనలో నిర్వహించగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, అబ్జర్వర్ నరేందర్ కాంగ్రెస్ పార్టీ ఫైనాన్స్ సభ్యులు రమేష్ మహారాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు ఉన్న పక్కకు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ బలాన్ని చూపించాలని మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలను గెలిపించే బాధ్యత మీదేనని దిశ నిర్దేశాలు చేశారు 2017 నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు సముచిత స్థానాలు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు అధైర్య పడవ దని సూచించారుపార్టీ పదవులు, నామినెటెడ్ పదవుల భర్తీకి నాయకులు, కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలు, పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి గ, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , అధికార ప్రతినిధి నరేందర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ చెర్మెన్ బల్ రెడ్డి, ఉత్తమ్ చందు, దార సింగ్, శ్రీనివాస్, రాజ్ కుమార్, రామప్ప, ఇస్మాయిల్, హరిశ్వర్ రెడ్డి, కోతి గోపాల్, తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షలు సుధాకర్, శరణ బసప్ప,కార్యకర్తలుపాల్గొన్నారు.



## పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు :ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
● కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తులను సమర్పిస్తున్న నాయకులు

**యాలాల్ మేజర్ న్యూస్:(జూన్ 30)**

మండల కేంద్రాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి కార్యకర్తల సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పదవులు,నామినెటెడ్ పదవుల భర్తీకి నాయకులు,కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలు,పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్,అధికార ప్రతినిధి నరేందర్ నుండి దరఖాస్తులను స్వీకరించారు,కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని ఎమ్మెల్యే, పేర్కొన్నారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దౌలాపూర్ చివరలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టలను బాగు చేస్తాం. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు.పార్టీ కోసం పనిచేసే వారు పార్టీలో పదవుల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుంచి పోటీచేసే వారే ఎక్కువ సీట్లు గెలుచుకోవాలని సూచించారు.పార్టీ ఎవరికీ టికెట్ కేటాయించిన గెలిపించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఇటీవల ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలు అందజేశాం. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తాం.గ్రామాలలో అందరితో మాట్లాడి పార్టీ అభ్యర్థులు గెలిచేల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి,యాలాల్ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు అగ్గనూరు వీరేశం ముదిరాజ్,మాజీ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,అధ్యక్షులు భీమయ్య,మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారం అనిల్ కుమార్,గురురాజ్ జోషి ,హన్మంత్ ముదిరాజ్,హన్మంత్ ముదిరాజ్, మహిపాల్, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 30) : విద్యుత్ లైన్ల నిర్వాహణ పనులతో ఏర్పడు విద్యుత్ అంతరాయనికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఏఈ వి. ప్రదీప్ కుమార్ కోరారు. నారపల్లి సబ్ స్టేషన్ ప్రతాప్ సింగారం ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు, విద్యుత్ లైన్ నిర్వాహణ పనులతో కొర్రెముల గ్రామం, చౌదరిగూడ గ్రామం, వెంకటాపూర్ గ్రామం, మక్త గ్రామం, తెనుగూడెం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బాలాజీ నగర్, సాదతల్లిగూడ, సుప్రభాత్ టౌన్ షిప్, ఓయూ కాలనీ, కొర్రెముల ఎక్స్ రోడ్డు ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు, నారపల్లి ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో వెంకటాద్రీ టౌన్ షిప్, చౌదరిగూడ, విజయ్ పురి కాలనీ, శివాజీనగర్, ఓయూ కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయడం జరుగుతుందని, దీనికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

### పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ
# అవగాహనా ఉండాలి
● ఎస్ఐ రమేష్ కుమార్




పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 30):**
పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోనీ ఘణపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం పౌరులందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో అంటరాని తనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఖాజా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, రాథోడ్ రాజేందర్ నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎదులాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్లకు
## శంకుస్థాపన చేసిన వజ్రేష్ యాదవ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 30):**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వజ్రేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, ఎదులాబాద్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అమర్, సహకార సంఘం డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...
### మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్



బషీరాబాద్, మేజర్ న్యూస్(జూన్ 30): బషీరాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రోగులకు కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆమె స్థానిక ఏరియా ఆసుపత్రిని సందర్శిం చారు. ఆసుపత్రిలోని రోగులు, గర్భిణులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డుల్లో పర్యటించి వసతుల నిర్వహణపై ఆరా తీశారు. అవసరమైన ఎక్విప్‌మెంట్‌కు సంబంధించి విధుల్లోని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా మంజూరైన 30 పడకలను పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధికోసం ప్రస్తుతం ఆసుపత్రిలో రోగులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ సేవలకు అంతరాయం కలగకుండా జనరేటర్ అమర్చు కోవాలి అన్నారు.

# డిఎంఎచ్ఓ వై.వెంకట రమణ పదవి విరమణ

## ఆత్మీయ సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




డిఎం ఎచ్ఓ వై. వెంకట రమణకు వీడ్కోలు పలుకుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 30): ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పదవీ విరమణ పొందుతున్న జిల్లా ఆరోగ్య వైద్య అధికారి వెంకటరవణ మరియు కుల్కచెర్ల తహసీల్దార్ మురళి ధర్‌లకు పదవీ విరమణ ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఉద్యోగ నిర్వహణలో బాధ్యత గా పనిచేయడం, ఉద్యోగములో పదవి విరమణ తప్పనిసరి అని, అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడం అదృష్టం మని అన్నారు. ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో మీరు అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని అవసరమైన సమయంలో మీ సేవలను తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. వారికీ శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఉద్యాన వన శాఖ అధికారి మహమ్మద్ సత్తార్, ఎఓ ఫరహీన బేగం, నెమత్ హాలీ, సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని ఘనంగా సత్కరించారు.

# ప్రాణాలను కాపాడే పుణ్యవృత్తి వైద్య సేవ

## వైద్య వృత్తి దైవంతో సమానం - డా. సీ. ఉమా గౌరీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 30):** “వైద్య వృత్తి దైవంతో సమానం. ఇది సేవతో నిండి ఉన్న పవిత్రమైన పుణ్యవృత్తి” అని మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరీ పేర్కొన్నారు. జూలై 1 డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆమె సోమవారం మీడియాతో మాట్లాడుతూ,.. వైద్యుల సేవా ధృక్పథాన్ని వివరించారు. “ప్రజల ప్రాణాలను కాపాడడం మా ధ్యేయం. పేద–ధనిక, కుల–మత భేదం లేకుండా అందరికీ ఒకే తీరుగా వైద్య సేవలు అందించేది వైద్యులే. అలాంటి పుణ్యవృత్తిలో భాగమవడం మాకు గర్వకారణం” అని డా. ఉమా గౌరీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 30):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 185 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం...

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య....



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూన్ 30) గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మండలంలోని రావులపల్లి కలాన్ గ్రామానికి రూపాయలు 2.50 కోట్ల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సంకెపల్లి గ్రామంలో రూపాయలు 55 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామానికి కోట్ల రూపాయల నిధులతో రోడ్ల పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. తాను ఎన్నికల అప్పుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రావులపల్లి గ్రామానికి రోడ్డు పనులను పూర్తి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. శంకర్పల్లి మండలంలోని ప్రతి గ్రామానికి అసంపూర్తిగా ఉన్న ప్రతి రోడ్డును పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంట్రాక్టర్లు కూడా ప్రారంభించిన రోడ్లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ నాయకులు గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నరేందర్, రాజశేఖర్ రెడ్డి, రాములు, జహంగీర్, ప్రశాంత్ రెడ్డి, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి....



**మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 30):** మణికొండ మున్సిపల్‌లోని ప్రజల సమస్యలు తెలుసుకునేందు కు మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ మున్సిపల్‌లోని 10వ వార్డు అంజలి గార్డెన్స్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీవాసులు అంజలి గార్డెన్‌లోకి వచ్చే రోడ్డు చాలా ఇబ్బందికరంగా ఉందని చెప్పడంతో డిఈ. శివసాయిని అక్కడికి పిలిచి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ల్యాంకోహిల్స్ నుండి అంజలి గార్డెన్స్‌లోకి వచ్చే రోడ్డును మరో రెండు రోజుల్లో కాంట్రాక్టర్‌కి చెప్పి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని డి.ఈ హామి ఇచ్చారు. అలాగే కాలనీలోని మిగిలి ఉన్న వివిధ ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని అధికారులను కొరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, మున్సిపల్ ఎ.ఈ. సంజయ్, కార్యని ర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్‌పు రుషోత్తం, సినియర్ నాయకులు మల్లేష్, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, అంజలి గార్డెన్ అధ్యక్షులు హణుమంత్ కుమార్, కార్యవర్గ సభ్యులు కాశీనాథ్ శాస్త్రీ, అనిత, సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

## తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

**బషిరాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 30):** పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తిస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో కలిసి మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ పదవులు, నామినెటెడ్ పదవుల భర్తీకి నాయకులు, కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలు, పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి , ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , అధికార ప్రతినిధి నరేందర్ దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ పదవులకు నాయకులు, కార్యకర్తలు అప్లికేషన్ చేసుకోవాలన్నారు. పాత, కొత్త తేడా లేకుండా కలిసి పనిచేయాలన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ టిక్కెట్‌లు కార్యకర్తలు చెప్పిన వారికే, కార్యకర్తల మధ్యలోనే చర్చించి ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ౧కాంగ్రెస్ గెలిచిన తరువాత 300 – 400 కోట్లతో బషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ లు ఉంటే అభివృద్ధి ఎక్కువ జరుగుతుండేదని ప్రతి గ్రామంలో 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇటీవల ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలు అందజేమన్నారు. గ్రామాలలో అందరితో మాట్లాడి పార్టీ అభ్యర్థులు గెలిచేల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ వెంకటరామరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, యువజన అధ్యక్షులు సతీష్, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిఎం ఎచ్ఓ డా. వై వెంకటరమణ పదవి విరణ

## పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారులు




పదవి విరణ పొందిన డా. వెంకట రమణను సన్మానిస్తున్న వైద్యాధికారులు.

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 30): వికారాబాద్ జిల్లా డా. వై వెంకటరమణ పదవి విరమణ సన్మాన మహోత్సవం పట్టణంలోని ఛాయా ఇన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ... జిల్లాలో గత 8 నెలలుగా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది సహకారంతో సమర్థంగా పనిచేయడానికి కృషి చేశానని అంతేగాక గతంలోనూ తను వికారాబాద్ టిబి ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేశానని, జిజిహెచ్ వికారాబాద్‌లో సిఎస్ ఆర్ఎంఓ పనిచేస్తూ, ఇన్చార్జ్ డిఎంహెచ్ఓగా పనిచేయడానికి సహకరించిన జిల్లా కలెక్టర్‌కి, అడిషనల్ కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఖైరతాబాద్ డిఎంహెచ్వో డాక్టర్ తుకారం, డిఆర్‌డిఓ శ్రీనివాసులు, డిపిఆర్ఓ చెన్నమ్మ, డాక్టర్ రవీంద్ర యాదవ్, రిటైర్డ్ డిఎం ఎచ్ఓ డాక్టర్ షిండే, జిజి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనందం, డాక్టర్ పవిత్ర,డాక్టర్ బి బి జానీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఎన్ఎచ్ఎం ప్రోగ్రాం అధికారి మహేష్ కుమార్, టీజీవో ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్ మరియు జిల్లా పరిధిలోని వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

# సమాజంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి...

## జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి



**మోమిన్ పేట, మేజర్ న్యూస్(జూన్ 30):**
నేటి సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని మోమిన్ పేట్ మండల జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మహమ్మద్ షఫీ ఉపాధ్యాయు లు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ.... 23 సంవత్సరాలు తన జ్ఞాప సంపదను శిష్యకోటికి వేద జల్లి వేలాది మంది శిష్యుల జీవితాలలో వెలుగులు నింపి ఉత్తమ గురువుగా పేరుపొంది ఎంత ఎదిగితే అంత ఉండగల సుగుణ సంపన్నుడు శ్రీ మహమ్మద్ షఫీ అన్నారు. ఉపాధ్యాయ వృత్తి విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు తోటిఉపాధ్యాయులకు సమాజంలో అందరి మన్నలను పొందిన వారు శ్రీ మహమ్మద్ షఫీ అని కొనియాడారు. సమాజంలోని సేవలుఅందించి విద్యార్థుల ఉపాధ్యాయుల ప్రజల హృదయాల లో స్థిరస్థాయిగా నిలిచి మహోన్నత వ్యక్తి శ్రీ మహమ్మద్ షఫీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, జిన్నారం మల్లేశం, సమ్మయ్య, చంద్రశేఖర్, రాములు, ప్రభు ,నర్సింలు, రమేష్ ,ప్రభావతి, శ్రీ వాణి, స్వరూప, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు, పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే బిజెపి ప్రభుత్వ లక్ష్యం

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్



బోరు వేయిస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 30):**
పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి నిధులతో నూతన బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు బిజెపి ఎల్లప్పుడు అండ గా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విజయేంద ర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి మోనాచారి, సందని బిచ్చన్న, మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, వెంకటేష్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మహేష్, బిజెపి నాయకులు రాజు, శివకుమార్, వెంకటేష్, స్థానిక దామోదర్ రెడ్డి, ఈడిగీ అంజయ్య, శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన




కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 30): పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా సోమవారం కొడంగల్ మండల పరిధిలోని హుసేన్‌పూర్‌లో గ్రామస్థులకు ఎస్సీ హస్టల్ అధికారి హన్మంత్‌రెడ్డి, ఆర్ఐ రాఘవేందర్ అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల వివక్ష, అంటరానితనం, హక్కులకు భంగం కలిగించడం తదితర అంశాలపై అవగాహనతో చట్టాల గురించి వివరించారు. గ్రామంలో కులమతాలకతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. పౌరహక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై యాదయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి కే.కొండన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆలయభూమి జోలికి రావద్దు

## మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్



**పూడూర్ మేజర్ న్యూస్ (జూన్ 30):**
దేవుని భూమిని కబ్జా చేసిన వారిఇఃజీతి చర్యలు తీసుకోవాలని ఎన్కేపల్లి గ్రామస్తులు,మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ సర్వే నంబర్ 98/2లో ఉన్న విష్ణుగుడెం హనుమాన్ దేవాలయ భూములను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా సర్వే చేయిస్తున్నారని ఆరోపించారు. వారి నుండి దేవుని భూమిని కాపాడాలని ఎమ్మార్వో శ్రావ్య,సర్వేర్ దేవేందర్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సురేందర్ మాట్లాడుతూ... ఏళ్ల తరబడి మా గ్రామస్తులు హనుమాన్ జయంతి ఉత్సవాలు నిత్య పూజలు చేస్తున్నట్లు తెలిపారు. అనంత పద్మనాభ స్వామి పురాతన ఆలయం, నాగదేవతలు,గుండం ఉన్న ఆనవాళ్లు అధికారులకు చూపించినట్లు తెలిపారు. దేవుని భూమిపై కన్నేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎవరైనా దేవుని భూమి జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామస్తులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని సంతకాల సేకరణ చేసివారి వారి అభ్యంతరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాఘవేందర్, అనంతయ్య, రవి, గోపాల్, అమరేంద్ర చారి, శ్రీశైలం, నవీన్, మహేందర్, రాజ్ కుమార్, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జులై 3న కేజీబీవీలో 12 పోస్టులకు ఎంపిక అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్

## జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 30): వికారాబాద్ జిల్లా యందు గల కెజిబివిలలో మిగిలిన (12) ఖాళీలు స్పెషల్ ఆఫీసర్, పీజీసిఆర్టి, సిఆర్టి, పిఈటి పోస్టులను భర్తీలో భాగంగా 2022 – 23 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులోని అభ్యర్థులను రోస్టర్ కం మెరిట్ ఆధారంగా 1:3 నిష్పత్తి ప్రకారము డీఈవో కార్యాలయం నందు గల నోటీసు బోర్డులో పొందుపరిచిన లిస్టులో ఉన్న అభ్యర్థులు మాత్రమే జులై 03 నాడు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తము జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము రావాలని డిఈఓ రేణుకాదేవి తెలిపారు. వికారాబాద్ నందు ఉదయం 11 గంటలకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలన్నారు.

# లయన్స్ 320ఏ జిల్లా గవర్నర్‌గా డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (జూన్ 30): లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూర్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 2007-08 సంవత్సరంలో ఎన్నికైన స్థానిక భూలక్ష్మి మెమోరియల్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి లయన్స్ సంస్థలు అంచలం చెలుగా ఎదిగి రేపు 320ఏ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు తీసుకోబోతున్నారు.

సామాజిక స్పృహ, సేవా తత్పరత కలిగిన వీరు గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తూ, స్వచ్ఛంద సంస్థ అయిన లయన్స్ ఇంటర్నేషనల్ లో చేరి కందుకూరు మండలం లోని వివిధ గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు ,దంత వైద్య శిబిరాలు ,వికలాంగులకు ఊతమిచ్చేవి, మధుమేహ నిర్ధారణ శిబిరాలు, ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, ఏర్పరిచి లయన్స్ సంస్థకు ఈ ప్రాంతంలో చిరునామాగా మారిపోయారు. వారి సేవలను గుర్తించిన వారి అధిష్టానం గవర్నర్ గా చేయాలని వారిని ప్రోత్సహించి సమర్థించారు. ఆ ప్రయాణంలో భాగంగానే వచ్చే లయన్ ఇయర్ కోసం గవర్నర్ గా ఆయన నియమింపబడ్డారు.

320 ఏ లయన్స్ జిల్లా లో దాదాపు 90 క్లబ్బులు పాత మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ , వనపర్తి , నారాయణపేట, గద్వాల జిల్లాల తోపాటు నైజాం ప్రాంతంలోని కళ్యాణ కర్ణాటక క్లబ్బులు రాయచూరు, సేడం, గుల్బర్గా, యాదగిరి, మొదలైన ప్రాంతాలతో పాటు వికారాబాద్ జిల్లాలోని తాండూరు, కోస్గి, కొడంగల్, హైదరాబాద్లో 40 వరకు రంగారెడ్డి జిల్లాలోని, ఆమనగల్లు ,షాద్ నగర్ ,కందుకూరు, జిల్లెలగూడ మొదలైన ప్రాంతాల్లోని క్లబ్బులతో విస్తరించి ఉంది. ఇందులో దాదాపు 3500 సభ్యులు ఉన్నారు. వీరికి వివిధ పర్మనెంట్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటి ద్వారా సమాజంలో, అవసరం ఉన్న చోట ఈ లైన్స్ సభ్యులు సేవలు అందిస్తారు.

ఇది ఒక గురుతర బాధ్యత మహేంద్ర కుమార్ రెడ్డి

ఈ సందర్భంగా సోమవార డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలుపుతూ... జిల్లా గవర్నర్ గా పనిచేయడం ఒక గురుతరమైన బాధ్యత అని ఈ స్థాయికి రావడానికి నా సమయము చాలా వెచ్చించవలసి వచ్చిందని, తన ముందున్న మార్గదర్శకుల అంచనాలను అందుకోవాలని, సేవలలో గ్లోబల్ లీడర్ గా తన జిల్లాను నిలబెట్టాలని, నా ఆశయం అని చెప్పారు. నా ఈ ప్రస్థానంలో సహకరించిన కందుకూరు క్లబ్ సభ్యులకు, ఆమనగల్లు క్లబ్ సభ్యులకు మరియు జిల్లాలోని ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

హెలెన్ కెల్లర్ సేవా వారోత్సవాలు

రేపు తన బాధ్యతల స్వీకరణ సందర్భంగా జులై ఒకటవ తేదీ నుండి 8వ తేదీ వరకు "హెలెన్ కెల్లర్ సేవా వారోత్సవాలు" ప్రతి ఒక్క క్లబ్ నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో ప్రతిరోజు కంటి వైద్య శిబిరాలు, కాట్రాక్ట్ ఆపరేషన్లు, రక్తదాన శిబిరాలు, డయాబెటిస్ నిర్ధారణ శిబిరాలు, స్కూలు పిల్లలకి స్టేషనరీ అందించడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, మొదలైన కార్యక్రమాలు ప్రతి ఒక్క క్లబ్ ప్రతిరోజు చేస్తుందని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు

## 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న మోకిలా పోలీసులు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూన్ 30) గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన శంకర్ గౌడ, శ్రీధర్ పరిడా,మినీ నాహక్ లు ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని తీసుకువచ్చి, నగరంలోని కూలి పని చేసుకునే వ్యక్తులకు అమ్ముతారు. ఆదివారం రోజున ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి తీసుకొచ్చే క్రమంలో మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై పక్కా సమాచారంతో వారి వద్ద ఉన్న పది కిలోల గంజాయిని మోకిలా పోలీసులు పట్టుకున్నారు. ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్ చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పోలీసులు ఎంతో పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరికైనా మాదక ద్రవ్యాల రవాణా పై పక్కా సమాచారం ఉంటే తమకు తెలియపరిస్తే వాటిని అరికట్టడానికి కృషి చేస్తామని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా




విషయంలో ఉపేక్షించేది లేదని మోకిలా ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 30):జూలై 7న నిర్వహించే ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జల్ పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు యంజాల శివకుమార్ అన్నారు. మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం జల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించారు. జులై 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ 316వ దినోత్సవం పండుగ వాతావరణంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు బాలాపూర్ మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జూలై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెనిర్మానం చేసుకొని, ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని అన్నారు. అన్ని కులాల ప్రజలను ఆహ్వానించి పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్, వికలాంగుల పెన్షన్, ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత, సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మాదిగ అని చెప్పుకోవడానికి ఆలోచించిన జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం, జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని అన్నారు. మందకృష్ణ మాదిగ తో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవమని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువలను తెలుసుకొని ఎమ్మార్పీఎస్ లో భాగస్వామ్యం అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరారు.నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షులు యంజాల దేవేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు జామ బాలకృష్ణ మాదిగ, ప్రధాన కార్యదర్శి యంజాల రోహిత్ మాదిగ, కార్యదర్శి గద్దల సంజయ్ మాదిగ, కోశాధికారి దోర్నాల గణేష్ మాదిగ, ఆర్గనైజర్ సన్నీ మాదిగ, వంశీ మాదిగ, రవి, వెంకటేష్, సలహాదారులు గద్దల రవీందర్, మహేందర్, దానయ్య, యంజాల జనార్ధన్, రామ్ చరణ్, నరసింహ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మునురుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుక్క వేణుగోపాల్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 30) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ నియమితులైన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కారించి శు భాకాంక్షలు తెలియజేశారు చౌదరిగూడ గ్రామ మునురుకాపు సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో మునురుకాపు సంఘం అధ్యక్షులు మల్చలం లింఘమయ్య , ఉపాధ్యక్షులు మల్చలం వేణు, మునురుకాపు కమిటీ సభ్యులు మల్చలం బిక్షపతి, మునుగాల మహేష్, మునుగాల శ్రీకాంత్, మునుగాల చిన్న బాబు, మునుగాల అనిల్, పొగాకు సిద్దు, మునుగాల రాజశేఖర్, ఏపూరి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీజీఆర్ సంస్థకు మా పూర్తి సహకారం ఉంటుంది



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 30) : పార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా శంషాబాద్ మండలంలోని తెలంగాణ మాడల్ పాలమాకుల పాఠశాలలో సీజీఆర్ సంస్థ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ రజనికాంత్ బేస్ లైన్ సర్వే నిర్వహించి పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రిన్సిపాల్ రజని కుమారి నుండి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రజని కుమారి మాట్లాడుతూ... మా పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,డిక్లేర్ నో ప్లాస్టిక్ జోన్,డిక్లరేషన్ అఫ్ మదర్ ట్రీ, కిచెన్ గార్డెన్, సాయిల్ అండ్ సీడ్ మ్యూజియం, మెడిసినల్ గార్డెన్, రెన్యువల్ ఎనర్జి (సోలార్),ప్లాంటేషన్, ప్రిపరేషన్ అఫ్ విలేజ్ జియోగ్రఫీ మ్యాప్ అండ్ రిపోర్ట్, ప్లాంటేషన్... వంటి కార్యక్రమాలు నిర్వాహణకు తోడ్పడుతున్నందుకు సీజీఆర్ సంస్థకు పాఠశాల తరుపున అభినందనలు తెలుపుతూ... మా పూర్తి సహకారం సీజీఆర్ సంస్థకి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలయు వెంకన్న, రవీందర్ రెడ్డి విద్యార్థులు ఆకాంక్ష, వైష్ణవి, శ్వేత,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 30):ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంకజ్ (24) జీవనోపాధి కోసం తన సొంత రాష్ట్ర నుంచి తుక్కుగూడకు వచ్చి, సర్దార్ నగర్ లో నివసిస్తూ మార్బల్ స్టోన్ వర్క్ లో హెల్పర్ గా పనిచేస్తున్నాడు. ఈ నెల సోమవారం ఉదయం పంకజ్ తన వ్యక్తిగత కారణాల వల్ల వేప చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పహాడి షరీఫ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పెరుమాళ్ళ నరసింహారెడ్డి మృతి దేహానికి నివాళి

★బి ఎం సి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 30):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడ మధుర నగర్లో నివాసం ఉండే పెరుమాళ్ళ నర్సింహారెడ్డి మృతి చెందారు. వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి లతోపాటు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొని ఆయన మృతి దేహానికి ఘన నివాళులర్పించారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు నెలల జీతాలు, బిల్లులు చెల్లించాలి!

## అదనపు కలెక్టర్‌కు వినతి చేసిన సీఐటియు నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,30):
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీఐటియు నేతలు సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్మికులు స్వంతంగా ఖర్చు చేసిన పెట్టుబడులకు సంబంధించిన బిల్లులు కూడా ఇంకా చెల్లింపులకోసం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. "ప్రతినెల బిల్లులు ఇవ్వకుండా పిల్లలకు అన్నం ఎలా పెడతారు? గుడ్లు ఎలా ఇస్తారు?" అని సీఐటియు జిల్లా కోశాధికారి కె. ఉన్నికృష్ణన్ ప్రశ్నించారు. జీతాలు లేక అప్పుల్లో కూరుకుపోతున్న కార్మికులను వేధింపులకు గురి చేయకుండా, తక్షణంగా మూడు నెలల జీతాలు, బిల్లులు విడుదల చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.



# యాలాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటాపోటీ

- కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు
- ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తులను సమర్పిస్తున్న నాయకులు

**యాలాల్ మేజర్ న్యూస్:(జూన్ 30)** మండల కేంద్రాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి కార్యకర్తల సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పదవులు,నామినెటెడ్ పదవుల భర్తీకి నాయకులు,కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలు,పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్,అధికార ప్రతినిధి నరేందర్ నుండి దరఖాస్తులను స్వీకరించారు,కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను దరఖాస్తులను స్వీకరించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,బి బ్లాక్ డివిజన్ అధ్యక్షుల అప్లికేషన్ కోసం వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప మాజీ అధ్యక్షులు భీమప్ప, పగిడియాల్ రఘురామ్ రెడ్డి,హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,పగిడిపల్లి నర్సిములు, జుంటుపల్లి సురేష్,దేవనూర్ ప్రవీణ్ కుమార్, దౌలాపూర్ చంద్రశేఖర్ గౌడ్ నుంచి పోటాపోటిగా దరఖాస్తులు చేసుకున్నారు,





# ఉద్యమకారుల హామీలను తక్షణమే అమలు చేయాలి

- మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి
- నాగారంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష

**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 30):**తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్నవారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం (TUF) పిలుపు మేరకు నాగారం మున్సిపాలిటీలో సోమవారం శాంతియుత నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడినవారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని విమర్శించారు. ఉద్యమకారుల పక్షంగా తమ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం నాడు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, న్యాయసహాయం, ఉద్యోగావకాశాలు, పునరావాసం, నష్టపరిహారం, కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చిందని, కానీ వాటిలో చాలా వరకూ అమలు కాలేదని నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా, ఉద్యమ కారులు మాట్లాడుతూ – తెలంగాణ ఏర్పడిన తర్వాత మా పరిస్థితి మరింత దిగజారిందన్నారు. తమ హక్కుల కోసం పునఃఘట్టన అవసరమైందని, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తీవ్రరూపం దాల్చుతాయని హెచ్చరించారు.






# ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో యువకుడు మృతి

## - మరో యువకుడికి తీవ్ర గాయాలు

కీసర,మేజర్ న్యూస్(జూన్,30):
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో సోమవారం ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ్ (20), తరుణ్ (19) అనే యువకులు ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం ఈసీఐఎల్ వెళ్లి తిరిగి వస్తుండగా, కీసర చర్చ్ సమీపంలో ఓ ఆర్టీసీ బస్సు వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కళ్యాణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన తరుణ్‌ను స్థానికులు హుటాహుటిన నగరంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం...
# విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం

### న్యూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు స్వదేశీ ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 30):**
కుల్కచర్ల మండల కేంద్రంలోని న్యూ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్‌లో స్వదేశీ వస్తువులు ఉపయోగించమని, చైనా టర్కీ దేశాల వస్తువులను బహిష్కరించాలని స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర నాయకులు ఈశ్వర్, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి పాల్గొని విద్యార్థులకు స్వదేశీ వస్తువుల ఆవశ్యకతను వివరిస్తూ చైనా, టర్కీ వంటి దేశాలు పాకిస్తాన్‌కు బలమైన మద్దతు ఇస్తూ, భారతదేశంపై ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్నాయి. అలాంటి దేశాల ఉత్పత్తులను మనం కొనడం వల్ల పరోక్షంగా వారి ఆర్థిక శక్తి మద్దతునివ్వడమే అవుతుందని అన్నారు.
చైనా టర్కీ దేశాల వస్తువులను బహిష్కరించాలని, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ విజయ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన
# అటెండర్‌కు సన్మానం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 30):** కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న లాలప్ప పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.నాగప్ప, అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సి.శ్రీనివాస్ లాలప్ప దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**కొడంగల్, జూన్ 30 (మేజర్ న్యూస్):**




రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రుద్రారం గ్రామానికి చెందిన హజ్రత్ అలీ (60) పని నిమిత్తం సోమవారం ఆటోలో కొడంగల్‌కు వస్తున్నాడు. ఆటోలో డ్రైవర్ పక్కనే కూర్చున్న హజ్రత్ అలీ చిట్లపల్లి టోల్‌గేటు స్పీడ్ బ్రెకర్ దగ్గర అదుపు తప్పి కిందపడిపోయాడు. ప్రమాదంలో గాయపడిన ఆయనను కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పదవీ విరమణ సభలో... జ్ఞానేశ్వర్ దంపతులకు సన్మానం

▶▶ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ సేవలు ఇంకా ఉండవు ▶▶ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ పదవి వీడ్కోలు సభలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 30): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ పదవి వీడ్కోలు సభ సామ యాదిరెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు పలు కార్పోరేషన్ల చైర్మన చల్లా, కమిషనర్లు వివిధ శాఖల అధికారులు తోపాటు పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు, అదేవిధంగా ముఖ్య అతిథి మాజీ తెలంగాణ విద్యా శాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి వీడ్కోలు సభకు హాజరై ఘనంగా శాలువాను కప్పి పుష్పగుచ్ఛం అందజేసి కమిషనర్ జ్ఞానేశ్వర్ దంపతులకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎం ఎం సి కమిషనర్ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ సేవలు మెరుగుపడినట్టు కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పూల బోకేలు అందజేసి వీడ్కోలుతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బిమిడి జంగారేడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, దిండు భూపేష్ గౌడ్,అర్కల భూపాల్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విజయ్, మదారి రమేష్, రాజ్ కుమార్, పల్లె జంగయ్య, సునీత బాలరాజ్, సుర్విలత, వీర రాఘవరెడ్డి, కాల్ నివాసులు అభిమానులు యువకులు కార్యకర్తలు మహిళలు రెడ్డిపల్లి కుటుంబ సభ్యులు కార్పొరేషన్ సిబ్బంది ఇతరులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకట నారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

★విద్య బుద్ధులతోపాటు క్రమశిక్షణలో అందరికన్నా మిన్నా.. వెంకటనారాయణ రెడ్డి ★శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ పారిజాత రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 30): బడంగ్ పేట్ ప్రభుత్వ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బుస్సు వెంకట నారాయణరెడ్డి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బుస్సు వెంకట నారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పారిజాత మాట్లాడుతూ... ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేపడుతున్న నారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నానుడి ఉండేది అటువంటి బాలలను రేపటి తరాలకు ఆదర్శప్రాయంగా ఉండేందుకు వారికి విద్యా బుద్ధులతో పాటు క్రమ శిక్షణ నేర్పడంలో అందరి కన్నా..మిన్నా ఉపాధ్యాయులుగా పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, సంగీత, పరమేశ్ తదితరులు విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యాంటి డ్రగ్స్ రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీల్లో కడ్తాల్ విద్యార్థుల ప్రతిభ

## పోటీలకు విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించిన కడ్తాల్ సి.ఐ గంగాధర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 30): రాష్ట్ర వ్యాప్తంగా గత వారం నిర్వహించిన యాంటీ డ్రగ్స్ డ్రాయింగ్ కాంపిటీషన్లో కడ్తాల్ మండలానికి చెందిన 20 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతికి లక్ష్మీ భవాని గర్ల్స్ హై స్కూల్‌కు చెందిన తరుణ్‌కుమార్, ప్రగతి స్కూల్‌కు చెందిన శ్రావణి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన కిరణ్ కుమార్, ఎక్వాయిపలి జడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన అరవింద్, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రామ్ చరణ్, సంజయ్, కెజిబివి విద్యార్థినీ, విద్యార్థులు ఎంపిక కాగా మిగతా 14 మంది విద్యార్థులు ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి బహుమతికి ఎంపికైన విద్యార్థులకు సి.ఐ గంగాధర్ మెడల్స్, ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్, ఎస్.ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు కడ్తాల్ పోలీస్ స్టేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ నూతన అధ్యక్షులుగా అనిరుధ్ గుప్తా ఎన్నిక

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఎన్నికలు హైదరాబాద్ నగరంలో ఓరాహోరీగా జరిగాయి. సమాజ్ హిట్ ప్యానెల్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి సమాజ్ టీమ్ ఏకె అభ్యర్థులు అందరు ఘన విజయం సాధించారు. నూతన అధ్యక్షులుగా అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులుగా రూపేష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శిగా వికాస్ కుమార్ కేశన్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ సీమా జైన్, కోశాధికారిగా అచల్ గుప్తా ఎన్నికైనట్లు అగర్వాల్ సమాజ్ ఎన్నికల అధికారి డాక్టర్ మోహన్ గుప్తా ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులందరిని టీమ్ ఏకె సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ.. మహారాజా అగ్రసేన్ జీ ఆదర్శాలు మరియు సూత్రాలను అనుసరిస్తూ సామాజిక సంక్షేమ పనిని దృఢ సంకల్పంతో నిర్వహిస్తామని తెలిపారు. సాంస్కృతిక వారసత్వం మరియు దాతృత్వానికి మరోపేరైనా అగర్వాల్ సమాజాన్ని బలోపితం చేయడంతోపాటు సమాజంలో సోదరభావం మరియు స్నేహ భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ధార్మిక, విద్యా వ్యాప్తి, సామాజిక సమానత్వం కోసం అగర్వాల్ సమాజ్ తెలంగాణ ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 30): బడంగ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బి. వెంకటనారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ పదవీ వీడ్కోలు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు పాల్గొని బుస్సు వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులకు బోధన విధానాల్తోపాటు ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ నేర్పే ఉపాధ్యాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు వెంకట నారాయణరెడ్డి కి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, బి ఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధీకృత విత్తన డీలర్‌షాపులను తనిఖీ చేసిన వ్యవసాయాధికారిణి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 30): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆధీకృత విత్తన డీలర్ షాపులను సోమవారం మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలోని భరత్ ఆగ్రో ఏజెన్సీస్, శ్రీరామ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్‌తో పాటు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వెంకటేశ్వర ట్రేడర్స్, నల్లజెర్వు శ్రీలక్ష్మి ట్రేడర్స్‌లలో తనిఖీలు నిర్వహించి విత్తనాలకు సంబంధించిన బిల్లులు, విత్తనాల నిల్వ, రశీదులను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రశీదులు ఇవ్వాలని సూచించి నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని ఆయా గ్రామాల డీలర్లను ఏఓ అరుణకుమారి హెచ్చరించారు. ఏఓ తనిఖీ చేసిన సమయంలో ఆమె వెంట వ్యవసాయశాఖ సిబ్బంది, ఆయా గ్రామాల ఆధీకృత డీలర్లు ఉన్నారు.

# హిజ్రాల దోపిడీకి చెక్

★డబ్బుల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడితే కేసులు: ఇన్స్పెక్టర్ గురువారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 30):హిజ్రాల దోపిడికి హద్దు అదుపు లేకుండా పోయింది. డబ్బుల వసూళ్లలో హిజ్రాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ఇకపై హిజ్రాలు దోపిడీ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ పి.గురువారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిజ్రాలను స్టేషన్ కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. కొందరు హిజ్రాలు మామూళ్ల పేరుతో దుకాణదారులు, రోడ్లపై వెళ్లే సామాన్య ప్రజలను వేధిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. డబ్బులు ఇవ్వని వారి పట్ల అసభ్యంగా కూడా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇకపై రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులను, దుకాణదారులను ఇబ్బందులకు గురి చేసినట్లు సమాచారం వస్తే కేసులు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. హిజ్రాలందరిపై పోలీస్ నిఘా ఉంటుందని ఈ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ పాల్గొన్నారు.